WWW.EPAPER.MAHAADAILY.COM
Follow: @ANNTELUGU
ANN తెలుగు
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
03-09-2025 బుధవారం





## గ్రామపంచాయతీ ఎన్నికలకు..
# సిద్ధమైన ఖమ్మం జిల్లా

**5,214 పోలింగ్ స్టేషన్లలో 8.02 లక్షల ఓటర్లు**

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా రెండోసారి జరగబోతున్న గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల కోసం ఏర్పాట్లు పూర్తిచేశారు. మొత్తం 20 మండలాల పరిధిలో 571 గ్రామపంచాయతీలు, 5,214 వార్డులు ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 8,02,691 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 3,88,244 మంది పురుషులు, 4,14,425 మంది మహిళలు, 22 మంది ఇతర లింగవర్గానికి చెందిన వారు ఉన్నారు.

- మహా, ఖమ్మం

5



# నెరవేరుతున్న.. పేదల సొంతింటి కల



**ముఖ్యమంత్రి చేతుల మీదుగా పండుగలా**
**ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం మహోత్సవం**

- గిరిజన ప్రాంతమైన బెండలపాడు చారిత్రక ఘట్టం
- పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు
- రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పేదవారి సొంతింటి కల నెరవేరబోతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం బెండలపాడు గ్రామంలో జరగబోయే ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల ఏర్పాట్లను గృహనిర్మాణ శాఖ ఎండి వి. పి. గౌతమ్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యతో కలిసి మంత్రి పరిశీలించారు.

- మహా : భద్రాద్రి కొత్తగూడెం

5

## నేటి ముఖ్యమంత్రి పర్యటనకు..
# పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు



**: ఎస్పీ రోహిత్ రాజు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సజావుగా సాగేందుకు బందోబస్తుకు విచ్చేసిన అధికారులు మరియు సిబ్బందితో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. సిఎం పర్యటన సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ తరపున పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వెల్లడించారు.

- మహా, ఖమ్మం

5

## రేవంత్ రెడ్డి డౌన్ డౌన్...
# ఖమ్మంలో గులాబీ ఆగ్రహం



- కాళేశ్వరం కుట్రలపై బీఆర్ఎస్ రాస్తారోకో ధర్నా
- సీబీఐ దర్యాప్తు పేరుతో కేసీఆర్‌ను టార్గెట్ చేస్తున్న కాంగ్రెస్ బీజేపీ
- పీసీ ఘోష్ నివేదికను చించి చెత్తబుట్టలో వేసిన బీఆర్ఎస్ నేతలు

5

మహా పత్రిక
ANN తెలుగు

## మణుగూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి..

# విశ్వాసానికి ప్రతీకగా కొత్త రికార్డు

### వైద్య బృందానికి పలువురి ప్రశంసలు





**మణుగూరు, సెప్టెంబర్ 2 మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు వంద పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మరోసారి వైద్యరంగంలో తన ప్రతిభను చాటుకుంది. చరిత్రలోనే మొట్ట మొదటిసారిగా ఈ ఏడాది ఆగస్టు ఒక్క నెలలోనే 100 ప్రసవాలు నిర్వహించడం ద్వారా అరుదైన రికార్డు సృష్టించింది. గతంలో 2023 సెప్టెంబర్ నెలలో 87 ప్రసవాలు నిర్వహించడం గరిష్ఠంగా రికార్డు నమోదై ఉండగా, ఈసారి ఆ సంఖ్యను దాటడం ఆసుపత్రి అభివృద్ధికి, వైద్య సేవలకు నిదర్శనమని పలువురు ప్రశంసిస్తున్నారు.

**కలెక్టర్ ముందుచూపు, ఎమ్మెల్యే సహకారం**

ఈ విశేష ఘనత సాధించడంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాత్ర ప్రత్యేకంగా నిలిచింది. ప్రజల్లో నమ్మకం పెంపొందించి, స్పెషలిస్ట్ వైద్యులను నియమించి వారికి అదనపు ఇన్సెంటివ్స్ అందించడం ద్వారా ప్రసూతి విభాగానికి బలాన్ని చేకూర్చారు. ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి నిరంతరం వెన్నంటి నిలిచి ప్రోత్సహిస్తున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య సేవలను ఉన్నతస్థాయిలో ఉంచేందుకు ఎప్పటికప్పుడు మార్గదర్శనం చేస్తున్న డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబుల సహకారం కూడా విశేషమే.

**వైద్య బృందం తపన.. సేవలో ప్రతిభ**

ఈ విజయానికి వైద్య బృందం కృషి బలమైంది. గైనకాలజీ నిపుణులు డాక్టర్ పద్మ, డాక్టర్ అజంతా, అనస్థసియా వైద్యుడు డాక్టర్ ప్రసాద్ రావు, పిల్లల వైద్యులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సుప్రియ, సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్, ఆర్ఎమ్ఓ, జనరల్ మెడిసిన్ వైద్యుడు డాక్టర్ మూర్తి సాయి మోహన్, రేడియాలజిస్ట్ డాక్టర్ ప్రణవ్ తమ ప్రతిభను ప్రదర్శించారు. మిడ్ వైఫ్, ఆపరేషన్ థియేటర్, లేబర్ రూమ్ సిబ్బంది, పేషెంట్ కేర్ అండ్ శానిటేషన్ సిబ్బంది సమష్టి కృషితోనే ఈ రికార్డు సాధ్యమైందని వైద్య సిబ్బంది పేర్కొంటున్నారు.

**ప్రాణరక్షణలోనూ గుర్తింపు**

ఇటీవల గుండెపోటుతో ఆసుపత్రికి తరలించబడిన ఓ రోగికి లక్షన్నర రూపాయల విలువైన ఇంజక్షన్ సమయానికి అందించి, ప్రాణాపాయం నుంచి కాపాడిన సంఘటన మణుగూరు ఏరియా ఆసుపత్రికి విశేషమైన గుర్తింపును తెచ్చిపెట్టింది. ఇప్పుడు, ప్రసూతి సేవల్లో శతకం పూర్తి చేయడం ద్వారా మరో మెట్టు ఎక్కింది.

**విశ్వాసం పెంచుతున్న ప్రజా సేవ....**

మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రి గత కొంతకాలంగా సేవల పరంగా విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. వైద్యుల అంకితభావం, ప్రభుత్వ అధికారుల మద్దతు, సిబ్బంది తపన కలిసి ఈ విజయాలను సాధ్యం చేస్తున్నాయి. భవిష్యత్తులో మరిన్ని వైద్య రంగ రికార్డులు సాధించాలని ప్రజలు, ప్రముఖులు ఆకాంక్షిస్తున్నారు.

# రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కృషిచేసిన వైయస్సార్...!

### – ప్రతి పేదవాని చిరునవ్వులో కలకాలం నిలిచి ఉంటారు వైయస్సార్...!!
### – మాజీ ఎంపీటీసీ కమటం నరేష్



**అశ్వాపురం .మహా :** మహానేత వర్ధంతి కార్యక్రమం మొండికుంట గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీటీసీ కమటం నరేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు... ఈనేపథ్యంలోముందుగామహానేతచిత్రపటానికిగ్రామశాఖఅధ్యక్షుడు కొండబత్తుల ఉపేందర్,కొప్పుల శ్రీనివాసరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ కమటం నరేష్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఫీజు రీంబర్స్మెంట్ ఇలా ఎన్నో పథకాలతో, బడి ఈడు పిల్లల నుండి పండు ముసలివారి వరకు సంక్షేమ సారథిగా పేదల ఎదుగుదలకు బాటలు వేసిన మహనీయుడు ఆ దివంగత నేత వై.యస్ రాజశేఖర్ రెడ్డి గారని, వారి భౌతికంగా మనకు దూరం ఉన్నా, వారి పథకాల ద్వారా లబ్ది పొందిన ప్రతి ఒక్కరి చిరునవ్వులో ఎప్పటికి కలకాలం నిలిచి ఉంటారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ కందిమళ్ళ రామిరెడ్డి,మాజీ సర్పంచ్ పులసాని రామిరెడ్డి, తోట నాగయ్య,నర్సయ్య,ఆవుల రవి,పాములు,పాదూరి నర్సింహారెడ్డి,కారం శ్రీను,కొమరం శ్రీను ,దాట్ల శంకర్ రెడ్డి,మూసుకు వీరారెడ్డి,గొడుగు వెంకన్న మరియు కార్యకర్తలు వైయస్ఆర్ అభిమానులు పాల్గొన్నారు

## గణేశ్ విగ్రహాల నిమజ్జనం..

# ఘాట్ ను పరిశీలించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం, మహా :** గణేశ్ విగ్రహాల నిమజ్జనం పురస్కారించుకొని ఖమ్మం నగరంలోని కాల్వవోడ్డు మున్నేరు వద్ద జరిగే నిమజ్జనం ప్రాంతాన్ని నగరపాలక కమిషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజా, నగర మేయర్ నిరజా, సంభాద్రి ఉత్సవ కమిటీ వారితో కలసి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పరిశీలించారు. శోభాయాత్ర, నిమజ్జన సమయాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా రహదారిపై అడ్డుగా వైర్లు, చెట్టు కొమ్మలు లేకుండా చొరవ తీసుకోవాలని సూచించారు. మున్నేరు వరద ఉదృతి దృష్టిలో పెట్టుకొని నిమజ్జనం అనంతరం తిరుగు ప్రయాణంలో ప్రత్యామ్నయ మార్గాలలో వెళ్లేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా క్రేన్లు, ఫ్లడ్ లైట్లు, మార్గాలు, బారికేడింగ్ తదితర అంశాలపై చర్చించారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు వుండాలని, సీసీ కెమెరాలను కంట్రోల్‌రూమ్‌కు అనుసంధానం అయ్యేలా చూసుకొవాలని సూచించారు. మున్సిపల్, విద్యుత్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, పోలీసులతో పాటు అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ఎక్కడా ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా శోభాయాత్ర, నిమజ్జనం జరిగే విధంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో సహకరించుకోవాని సూచించారు. కార్యక్రమంలో ఏసీపీ రమణమూర్తి ఇన్స్పెక్టర్ మోహన్ బాబు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, మున్సిపల్ కృష్ణలాల్, అనిల్, శ్రీనివాస్ రావు, సంభాద్రి ఉత్సవ కమిటీ విద్యాసాగర్, వినోద్ లహౌటి, తదితరులు పాల్గొన్నారు.






# ప్రజల హృదయాలలో సిరస్మరణీయం వైయస్సార్ సేవలు



**జూలూరుపాడు, సెప్టెంబర్ 02, (మహా):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అనేక ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజారంజక పాలన చేసి, ప్రజల హృదయాలలో చిరస్మరణీయంగా నిలిచారని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన వైయస్సార్ వర్ధంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని వైయస్సార్ విగ్రహానికి పూలమాల లేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన రావు, వేల్పుల నరసింహారావు, కొలిపాక వెంకటేశ్వర్లు, రామిశెట్టి నాగేశ్వరరావులు వైయస్సార్ విగ్రహానికి పూలమాల లేసి నివాళులర్పించారు. అంతకుముందు పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ అమలు కొరకు అసెంబ్లీ తీర్మానం చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మండల బీసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు వాషింగ్టన్ డీసీలో చారిత్రక ప్రదేశాల సందర్శన



**ఖమ్మం, మహా :** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సన్నిహితులతో కలిసి వాషింగ్టన్ డీసీలో పలు చారిత్రక ప్రదేశాలను సందర్శించారు.గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన మహాసభ సందర్భంగా ఎంపీ రవిచంద్ర అమెరికా వెళ్లిన విషయం తెలిసిందే.అమెరికా పర్యటనకు మొట్టమొదటి సారి వెళ్లిన ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు కోరుకంటి చందర్ (మాజీ ఎమ్మెల్యే),చల్లా హరిశంకర్,సాధుల సా రంగపాణి,సంగని రజనీకాంత్ తదితరులతో కలిసి రాజధాని వాషింగ్టన్ డీసీలోని పలు చారిత్రక ప్రదేశాలను సందర్శించారు.వారు అమెరికా కాంగ్రెస్ (పార్లమెంట్) బిల్డింగ్ (కేపిటల్ బిల్డింగ్),ఆ దేశ ప్రప్రథమ అధ్యక్షుడు జార్జ్ వాషింగ్టన్ గౌరవార్థం నిర్మించి ఆయనకు అంకితం చేసిన స్మారక చిహ్నం (ఎత్తైన స్థూపం),16వ అధ్య క్షుడు అబ్రహం లింకన్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన మెమోరియల్,నేషనల్ మాల్ తదితర పర్యాటక స్థలాలు సందర్శించారు.

# మధిరలో బీఆర్ఎస్ బైక్ ర్యాలీ, ధర్నా

**ఖమ్మం, మహా :** మధిరలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ లింగాల కమల్ రాజు నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కా ర్యకర్తలు, నాయకులు హాజరయ్యా రు. ఈ సందర్భంగా కమల్ రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకునే పోరాటం కోసం తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కేసీఆర్‌పై జరుగుతున్న కుట్రలు అంటే తెలంగాణపైనే కుట్రలు అవు తాయని ఆయన అన్నారు. కాళేశ్వ రాన్ని విఫలయత్నంగా చూపించి, గోదావరి జలాలను ఆంధ్రకు తరలించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తోందని, బీజేపీ-కాంగ్రెస్ కలిసి రాజకీయ నాటకం ఆడుతు న్నారని ఆయన ఆరోపించారు. సీబీఐకి కాళేశ్వరం అప్పగించడం అనేది ప్రాజెక్టును మూసివేయా లనే కుట్రలో భాగమని ఆయన తెలిపారు. నిన్నటివరకు సీబీఐపై విమర్శలు చేసిన రేవంత్ రెడ్డి ఒక్క రోజులోనే వైఖరి ఎందుకు మార్చారో చెప్పాలన్నారు. కేసీఆర్‌ను ముట్టు కుంటే తెలంగాణ అగ్నిగుండం అవుతుందని హెచ్చరించారు. భట్టి విక్రమార్కపై కూడా ఆయన తీవ్ర విమర్శలు చేశారు. జాలుమూడి ప్రాజెక్ట్‌కు 126 కోట్లు ఖర్చు చేసినా ఐదు ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేకపోయారని, అటువంటి వ్యక్తి అవినీతికి కేరాఫ్ అడ్రస్ అని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో మధిర, చింతకాని, బోనకల్, ఎరుపాలెం మండలాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు.





# వినాయక మండపాల పరిశీలన



**ఖమ్మం, మహా :** ఖమ్మం పట్టణంలో వినాయక నిమజ్జనాన్ని శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు విద్యుత్ శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మంగళవారం ఎలక్ట్రిసిటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ చారి, టౌన్ డి.ఇ. రామారావు, ఏడిఈ నాగార్జున, ఏఈ క్రాంతి సింహ నగరంలోని భారీ విగ్రహ మండ పాలను సందర్శించారు. ఈ సందర్భంగా మండపాల కమిటీ అధ్యక్షులు, కార్యదర్శు లు, సభ్యులతో మాట్లాడిన అధికారులు నిమజ్జనం సమయంలో ఎలాంటి ఆటంకాలు రాకుండా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రోడ్డు మీదుగా వెళ్తున్న కరెంటు లైన్, సర్వీస్ వైర్లు తొలగించి, కొత్త విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేయాలని కమిటీ ప్రతిపాదనపై తక్షణ చర్యలు చేపట్టాలని ఎస్ఇ శ్రీనివాస్ చారి ఆదేశించారు. నిమజ్జన రోజున అన్ని భక్తులు, మండపాల నిర్వాహకులు విద్యుత్ శాఖకు సహకరించాలని, అందరూ ప్ర శాంతంగా పండుగను జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# వైరాలో ఎస్ఎఫ్ఐ విద్యార్థుల మహాప్రదర్శన




**వైరా,మహా :** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ప్రదర్శన నిర్వహించారు. వైరా మండల కేంద్రంలోని బోడెపూడి భవనం వద్దనుంచి రింగ్‌రోడ్డు వరకు ప్రదర్శన చేపట్టి, అనంతరం మానవహారం నిర్వహించారు. "మా స్కాలర్‌షిప్‌లు మాకు ఇవ్వాలి... స్కాలర్‌షిప్‌లు బిక్ష కాదు మా హక్కు" అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో 2004లో ప్రారంభమైన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం పేద విద్యార్థులకు ఉన్నత విద్యలో భరోసా కలిగించిందని, కానీ ప్రస్తుతం తెలం గాణలో ఈ పథకం అర్ధాంతరంగా నిలిచిపోవడం వల్ల వేలాది మంది చదువును మధ్యలో వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన పేర్కొ న్నదాని ప్రకారం, రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు కలిపి 13 లక్షల మందికి పైగా ఉన్నత చదువులు కొనసాగిస్తున్నారు. అయితే గత ప్రభుత్వాల బకాయిలతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వా ల్సిన నిధులు కలిపి ₹8,158 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. కళాశాలలు విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తూ, ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్నాయని, పరీక్షలు కూడా అడ్డుకుంటున్నాయని విమర్శిం చారు. "ముఖ్యమంత్రి ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఫీజులు ఇవ్వలేమంటారు. కానీ ఎమ్మెల్యేలు, మంత్రులకు జీతాలు మాత్రం ఆలస్యం కావడం లేదు. ఇది ఏ విధమైన న్యాయం?" అని ప్రశ్నించా రు. తక్షణమే ఫీజులు, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ, "ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నా ప్రయోజనం ఏమీ లేకపోయింది. విద్యార్థుల సమస్య లపై వారు స్పందించకపోతే జిల్లాలో వారిని ఎక్కడికక్కడ అడ్డుకుంటాం" అని హెచ్చరించారు. ఈ మహాప్రదర్శ నలో మౌనిక, శ్రావణి, కళ్యాణి, తులసి, విక్రమ్, త్రినాధ్, రవితేజ, కార్తీక్ తదిత రులు పాల్గొన్నారు.

# సుక్మాలో మావోయిస్టుల దుశ్చర్య - ఇద్దరు గ్రామస్తుల హత్య

**ఖమ్మం, మహా :** ఛత్తీస్‌ఘడ్‌లో మావోయిస్టులు మరోసారి రక్తపాతం సృష్టించా రు. సుక్మా జిల్లా కేర్లపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిర్సేటి గ్రామంలో మంగళ వారం ఈ ఘటన జరిగింది. గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు ఇన్ఫార్మర్లు అన్న అనుమానంతో మావోయిస్టులు కిరాతకంగా హత్య చేశారు. పోలీసుల సమాచారం ప్రకారం, మృతులను దేవేంద్ర, పదాం పొజ్జా లుగా గుర్తించారు. వారిని ముందుగా మావోయిస్టులు అపహరించి, అనంతరం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో విచారణ పేరుతో తీసు కెళ్లి కాల్చినట్లు తెలుస్తోంది. స్థానికుల చెబుతున్న వివరాల ప్రకారం, నక్స ల్స్ వారిపై తీవ్ర ఆరోపణలు చేస్తూ, ప్రజల ముందే మరణశిక్ష విధించారు. ఈ ఘటనతో సిర్సేటి గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి.

# కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ మహిళల నిరసన

**మణుగూరు, మహా :** మణుగూరు మండల బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వ ర్యంలో మంగళవారం మణుగూరు పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు బిఆర్ఎస్ మహిళల శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. అమలు కాని హామీలపై నినాదాలు చేస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ వాగ్దానాలు నెరవేర్చకపోతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదించే వరకు ఉద్యమాలు కొనసాగుతాయని నాయకులు ఈ సందర్భంగా హెచ్చరించారు. మండల మహిళా విభాగం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, నాయకులు దర్శనాల శ్రీనివాస్, కుంట లక్ష్మణ్, యాదగిరి గౌడ్, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మహా పత్రిక
ANN తెలుగు

# బాల్యవివాహాలు నేరం

## ■ సహాయ కమిషనర్ హెచ్చరిక



**ఖమ్మం, మహా :** బాల్యవివాహాలు నిర్వహించడం, ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని దేవాదాయ ధర్మాదాయ సహాయ కమిషనర్ ఎం.వీరస్వామి స్పష్టం చేశారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్), జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలన కోసం రూపొందించిన సైన్‌బోర్డును ఆయన తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టేందుకు ఎయిడ్ సంస్థ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఆలయాల ప్రాంగణాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ బాల్యవివాహాలు జరగకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. పురోహితులు, ఆలయ సిబ్బంది ఈ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. బాల్యవివాహం జరిగితే బాల్యవివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం రూ.1 లక్ష జరిమానా, రెండేళ్ల వరకు జైలు శిక్ష విధించబడుతుందని ఆయన హెచ్చరించారు. ఎవరైనా బాల్యవివాహం జరుగుతోందని తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పి.ఎస్.ఎస్.హరిప్రసాద్‌రావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకై అవగాహన కార్యక్రమాలు, ప్రతిజ్ఞలు నిర్వహిస్తున్నామని తెలిపారు. "బాల్యవివాహం వల్ల పిల్లల భవిష్యత్తు చీకటిలో మునిగిపోతుంది. 2030 కల్లా బాల్యవివాహాల లేని భారతదేశాన్ని నిర్మించడమే లక్ష్యం" అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ కె.శ్రీనివాస్, వి.రాజేష్, సహాయ కమిషనర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ బాడ్మింటన్ ఛాంపియన్ నర్సయ్యకు ఘన సన్మానం



**ఖమ్మం, మహా :** జాతీయ బాడ్మింటన్ పోటీలలో బంగారు పతకం గెలుచుకున్న ఖమ్మం జిల్లా ప్రముఖ క్రీడాకారుడు, రిటైర్డ్ డీఎస్పీ కేదాసు నర్సయ్యను మున్నూరు కాపు సంఘ ప్రముఖులు ఘనంగా సత్కరించారు. గోవాలో జరిగిన యూనెక్స్ సన్ రైస్ 47వ ఇండియన్ మాస్టర్స్ (వెటరన్) నేషనల్ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ 202425లో నర్సయ్య అత్యుత్తమ ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్ సాధించారు. ఈ విజయంతో ఆయన రాబోయే వరల్డ్ సీనియర్ సిటిజన్స్ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ - 2025లో భారతదేశం తరపున పాల్గొనడానికి ఎంపికయ్యారు. ఈ పోటీలు సెప్టెంబర్ 7 నుంచి 14 వరకు థాయ్‌లాండ్‌లో జరుగనున్నాయి. నర్సయ్య ఈనెల 5వ తేదీ థాయ్‌లాండ్ బయలుదేరనున్నారు. ఈ సందర్భంగా మున్నూరుకాపు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల గాంధీ, మాజీ కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం, కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ, పదవీ విరమణ చేసిన ఉద్యోగుల సంఘ జిల్లా కార్యదర్శి కర్నాటి సోమయ్యతో పాటు పలువురు సంఘ ప్రముఖులు నర్సయ్యను పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.

# రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు వెంటనే నిర్వహించాలి




**ఖమ్మం, మహా :** హైదరాబాద్ లోని తెలంగాణ హై కోర్ట్ అడ్వకేట్స్ అసోసియేషన్ హాల్ లో బుధవారం అడ్వకేట్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి న్యాయవాదుల సమావేశం నిర్వహించనున్నారు. దానికి సంబంధించిన నో ఎలక్షన్స్ నో జస్టిస్ అనే గోడ పత్రిక ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ న్యాయవాద వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పొన్నం అశోక్ గౌడ్ ఆదేశాను సారం మంగళవారం కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్ సింగం జనార్ధన్ ఆధ్వర్యంలో ఖమ్మం కోర్ట్ ఆవరణలో ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు మరి కొంతమంది న్యాయవాదులతో కలిసి గోడ పత్రిక ను ఆవిష్కరించారు. దీని ముఖ్య ఉద్దేశం తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం న్యాయవాదులపై దాడులను అరికట్టాలని, అడ్వకేట్స్ రక్షణ చట్టంకు చేయవలసిన ఆవశ్యకత, జూనియర్ న్యాయవాదుల సంక్షేమం మరియు బార్ అసోసియేన్ల ఐక్యత అదేవిదంగా తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు త్వరగా నిర్వహించాలని కోరుతూ బుధవారం హైకోర్టులో తలపెట్టిన సమావేశంకు ఖమ్మం న్యాయవాదులు హాజరై విజయవంతం చేయాలనీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమం లో , మాజీ అధ్యక్షులు మలీదు నాగేశ్వరరావు, కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్ చంద్రశేఖర్ గుప్తా, జాయింట్ కన్వీనర్ కె .వి .వి లక్ష్మి, ఆవుల అనురాధ, న్యాయవాదులు మోజెస్ క్రిస్టఫర్, విప్లవ కుమార్, తౌఫిక్, హేమంత్, కరాటే రాము, శేఖర్ రాజు, ఎక్కిరాల రాంబాబు, మద్దెల వెంకటేశ్వర్లు, కొల్లి నాగేశ్వరరావు, అద్దంకి మధు , ప్రవీణ్ , రాము, ఎరుపుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# నవోదయ సీటు సాధించిన విద్యార్థిని అభినందించిన ఎంపీడీఓ



**జూలూరుపాడు, సెప్టెంబర్ 02, (మహా) :** నవోదయ సీటు సాధించిన మండలని చెందిన మొగిలి గీతిక అనే విద్యార్థిని స్థానిక ఎంపీడీఓ రవి శాలువాతో సత్కరించి అభినందించారు. భవిష్యత్ లో ఉన్నత స్థాయికి ఎదిగి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న సాయి ఎక్స్ లెంట్ పాఠశాల ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. సాయి ఎక్స్ లెంట్ పాఠశాల డైరెక్టర్ ఆరెబోయిన హుస్సేన్ మాట్లాడుతూ క్రమశిక్షణతో పాటు, పల్లె పల్లెకు పట్టణ స్థాయి విద్యను అందించడమే మా పాఠశాల లక్ష్యం అని తెలిపారు. కార్యక్రమంలో సాయి ఎక్సలెంట్ స్కూల్ డైరెక్టర్లు జక్కుల శివకుమారి, ఆరెబోయిన నాగలక్ష్మి, ఉపాధ్యాయులు నరసింహారావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జీళ్ళచెరువులో 108 రకాల వంటలతో వినాయకుడికి పూజలు





**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని బోడ్రాయిబజార్ లో గణేష్ ఉత్సవ కమిటీ భక్తులు మంగళవారం అష్టోత్తర పూజ చేశారు. సీనియర్ జర్నలిస్ట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, ఎల్లమ్మ, విగ్రహ దాత అంబాల వెంకన్న, సరస్వతి దంపతులు, కమిటీ సభ్యులు..పీటల మీద కుర్చొని 108 రకాల వంటలు, పిండివంటలు, స్వీట్లు, కూరలతో విఘ్నేశ్వరుడికి పూజలు చేశారు. పూజారి చిలకమర్రి స్వామినాథ్ అద్భుతంగా పూజలు చేసి ఆశీర్వదించారు. పదుల సంఖ్యలో భక్తులు పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంబాల వెంకన్న, సత్యవతి, పెండ్ర అంజయ్య, ఎల్లమ్మ, పంజాల రాజేష్, ఉషా దంపతులు, ఐతగాని రంగయ్య, ముద్రబోయిన వెంకటనారాయణ, వీరబాబు, సైదులు, మీరా, బెజవాడ శ్రీకాంత్, త్రివేణి, ఐతగాని కోటి, కొండం వెంకన్న మౌనిక, సాయి ప్రియా, శైలజ, శ్రావణి, యశ్వితశరణ్య, అనసూర్య, రేష్మ, రిహాన్, శీరిషా, సాయిశ్రీ, పాల్గొన్నారు.

**అన్నదానం ప్రారంభించిన అన్నమయ్య సేవా సమితి**

జీళ్ళచెరువు గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదానం కార్యక్రమంలో అన్నమయ్య సేవా సమితి సభ్యులు పాల్గొని అన్నదానం ప్రారంభించారు. బోడ్రాయి బజారు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు 2000మందికి అన్నదానం చేశారు. గ్రామం మొత్తం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మచ్చలేని మడుమ తిప్పని గొప్ప నాయకుడు వైయస్సార్

**కామేపల్లి, మహా :** ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా మచ్చలేని మడుమ తిప్పని గొప్ప నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి అన్నారు, మంగళవారం మండల కేంద్రంలోని దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించి ఆయన విగ్రహానికి పూలదండలు వేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిపిన ముఖ్యమంత్రి అని గుర్తు చేశారు, నాడు రైతులు, పేద ప్రజలు, బడుగు బలహీన వర్గాలను ఆర్థిక అభివృద్ధి ముందుకు సాగేలా వ్యవస్థలను ముందుకు తీసుకెళ్లారని సూచించారు ఈ కార్యక్రమంలో దమ్మలపాటి సత్యనారాయణ, మాజీ జెడ్పీటిసి సరిరామ్ నాయక్, మాజీ ఎంపీపీ జర్పల లక్ష్మణ్ నాయక్, నాయకులు అజ్మీర రాందాస్, జరుపల లక్ష్మణ్, అజ్మీరా లక్ష్మణ్, భూక్యా సీతారాములు, అజ్మీర శివ తదితరులు పాల్గొన్నారు

# నెరవేరుతున్న..
# పేదల సొంతింటి కల





**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 2 (మహా) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పేదవారి సొంతింటి కల నెరవేరబోతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం బెండలపాడు గ్రామంలో జరగబోయే ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల ఏర్పాట్లను గృహనిర్మాణ శాఖ ఎండి వి. పి. గౌతమ్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అశ్వరావు పేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మారుమూల గిరిజన ప్రాంతమైన బెండలపాడు గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రావడం ఒక చారిత్రక ఘట్టం. ఇది గ్రామ ప్రజలకు సంతోషకరమైన మరియు గుర్తుండిపోయే రోజు అవుతుంది. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావడానికి జిల్లా యంత్రాంగంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలి అని సూచించారు. మంత్రి అధికారులు గృహప్రవేశ వేడుకలను పండుగ వాతావరణంలో, అంగరంగ వైభవంగా నిర్వహించాలన్నారు. సభా ప్రాంగణాన్ని పరిశీలించిన అనంతరం, గ్రామాన్ని అందంగా తీర్చిదిద్దడంలో ఎలాంటి లోటు లేకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై మాట్లాడుతూ మంత్రి తెలిపారు, మా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి గృహనిర్మాణ శాఖను బలోపేతం చేస్తూ, పేదవారికి న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో ఇళ్లను మంజూరు చేస్తున్నాం. లబ్ధిదారుల ఎంపిక నుండి వారి ఖాతాల్లో నిధుల జమ వరకు మొత్తం ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నాం. ఎక్కడైనా అవకతవకలు జరిగినా వాటిని వెంటనే గుర్తించి, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటివరకు కొందరిని సస్పెండ్ చేయడం, కేసులను ఏసీబీకి అప్పగించడం కూడా జరిగింది అని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వానికి ఓటు వేసిన వారికే కాకుండా, రాజకీయాలు, కులం, మతం అనే తేడా లేకుండా ప్రతి పేదవానికి సొంతింటి కల నెరవేరేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ పథకం వల్ల జిల్లాలోనే సుమారు 21,500 కుటుంబాల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు గృహప్రవేశాల సందర్భంగా లబ్ధిదారులను ప్రత్యక్షంగా ఉద్దేశించి మాట్లాడి, వారి సంతోషంలో పాలుపంచుకుంటారు అని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం గృహనిర్మాణ శాఖను నిర్వీర్యం చేసి, పేదవారి కలలను దెబ్బతీసింది. కానీ మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గృహనిర్మాణ శాఖను తిరిగి బలోపేతం చేసి, లక్షలాది పేదలకు గృహాల కలను నిజం చేసేందుకు కృషి చేస్తున్నాం" అన్నారు. ఈ మహత్తర గృహప్రవేశ కార్యక్రమానికి జిల్లా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఇంచార్జ్ మంత్రి వాకాటి శ్రీహరి, ఇతర సహచర మంత్రులు, శాసనసభ్యులు పాల్గొంటారని మంత్రి తెలిపారు. ఈ పరిశీలనలో టీజీ ఐడిసి చైర్మన్ మువ్వ విజయ్ బాబు,ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి డౌన్ డౌన్...
# ఖమ్మంలో గులాబీ ఆగ్రహం

**ఖమ్మం, మహా :** ఖమ్మం జిల్లా ప్రధాన కేంద్రం మంగళవారం గులాబీ ఆగ్రహానికి వేదికైంది. జెడ్పీ సెంటర్ మొత్తం 'ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి డౌన్ డౌన్', 'కాళేశ్వరం మా గౌరవం – తాకితే చూస్తాం', 'బీజేపీ–కాంగ్రెస్ కుట్రలు ఖండించాం' అంటూ బీఆర్ఎస్ కార్యకర్తల నినాదాలతో మారు మోగిపోయింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారం, సీబీఐ ఎంక్వైరీ పేరుతో మాజీ సీఎం కేసీఆర్‌ను టార్గెట్ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ గులాబీ దళం భారీ నిరసన చేపట్టింది. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో బహుళ సంఖ్యలో రోడ్డెక్కిన బీఆర్ఎస్ శ్రేణులు ధర్నా, రాస్తారోకో చేశారు.

**కేసీఆర్‌పై కుట్రలు ఆపాలి.**

బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, సీనియర్ నేత ఆర్.జె.సి. కృష్ణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్, ఎఫ్.ఎస్.సి.ఎస్ చైర్మన్ బి.రెడ్డి నాగచంద్రారెడ్డి మాట్లాడుతూ..

"14 ఏళ్ల కఠిన పోరాటం ఫలితంగా తెలంగాణ సాధించాం. ఆ రాష్ట్రానికి ప్రాణం పోసింది కేసీఆర్‌ది. 60 ఏళ్ల పాలనలో నీటి చుక్క ఇవ్వని కాంగ్రెస్... ఇప్పుడు రైతుల రక్షకుడిపై కుట్రలు చేస్తోంది. బీజేపీతో కలసి సీబీఐ పేరు చెప్పి కేసీఆర్‌ను టార్గెట్ చేస్తే చూస్తూ ఊరుకోం" అని ఘాటుగా హెచ్చరించారు.

**నివేదిక చెత్తబుట్టలో...**

నాయకులు పి.సి. గోష్ నివేదిక కాపీని చించి చెత్తబుట్టలో పడేశారు. "ప్రజలు ఈ కుట్రలను అసలు సహించరు. ఇకనైనా కాంగ్రెస్ అహంకారాన్ని తగ్గించుకోవాలి" అని నిలదీశారు.

**అరెస్టులకు దిగిన పోలీసులు...**

కొద్దిసేపటికే పోలీసులు రంగంలోకి దిగి నాయకులు, కార్యకర్తలను బలవంతంగా అరెస్టు చేశారు. వారిని టూ




టౌన్, వన్ టౌన్, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లకు తరలించారు.

**భారీ సంఖ్యలో హాజరు...**

మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్, కార్పొరేటర్లు మక్బూల్, దాదే అమృత, అల్లా రోస్లీనా, తోట గోవిందమ్మ, రామారావు, శీలంశెట్టి రమావీరభద్రం, కూరాకుల వలరాజు, దండా జ్యోతి రెడ్డి, రుద్రగాని శ్రీదేవి ఉపేందర్, బుర్రి వెంకట్, పసుమర్తి రామ్మోహన్, తోట ఉమారాణి వీరభద్రం, ముక్కాల కమల రాజేష్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ తాజుద్దీన్, మాజీ మంత్రి అజయ్ కుమార్ పీఏ కిరణ్‌తో పాటు వందలాది కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి ముఖ్యమంత్రి పర్యటనకు..
## పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు

**: ఎస్పీ రోహిత్ రాజు**

**భద్రాద్రి కొత్తగూడెం, (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సజావుగా సాగేందుకు బందోబస్తుకు విచ్చేసిన అధికారులు మరియు సిబ్బందితో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. సిఎం పర్యటన సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ తరపున పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వెల్లడించారు. చంద్రుగొండ మండలంలో రేపు జరగబోయే కార్యక్రమానికి బందోబస్తు విధులు నిర్వర్తించడానికి విచ్చేసిన అధికారులు మరియు సిబ్బందితో చంద్రుగొండలోని లక్ష్య గార్డెన్స్ నందు సమావేశం ఏర్పాటు చేసి వారికి పలు సూచనలను చేశారు. సుమారుగా 1,200 మంది పోలీసులతో ముఖ్యమంత్రి పర్యటనకు బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అధికారులు,సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశాలలో బాధ్యతగా విధులు నిర్వర్తించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సూచించా రు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల కదలికలపై ముందస్తుగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.సమావేశానికి హాజరయ్యే ప్రజలు,ప్రజాప్రతి నిధులు పోలీసు వారికి సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.రేపు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వివిఎం బంజర నుండి కొత్తగూడెం వైపుకు వెళ్లే వాహనాలు కల్లూరు, తల్లాడ, ఏన్కూర్ మరియు జూలూరుపాడు మీదుగా కొత్తగూడెం వైపు వెళ్లాలని సూచించారు. అదేవిధంగా కొత్తగూడెం నుండి వివిఎం బంజర వైపు ప్రయాణించే ప్రయాణికులు ఏన్కూర్, తల్లాడ మరియు కల్లూరు మీదుగా వెళ్లాలని తెలిపారు.సామాన్య ప్రజానీకానికి ట్రాఫిక్ సమస్యలు కలగకుండా పోలీసు వారు చేపట్టిన ట్రాఫిక్ డైవర్షన్ ను పాటించి, వాహనదారులు పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా డాక్టర్ వైయస్ఆర్ వర్ధంతి వేడుకలు



**మణుగూరు, మహా :** ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఈ వేడుకలను మణుగూరు ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేశారు. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పిరినాకి నవీన్ నేతృత్వంలో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆయన పేదల సంక్షేమం కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో మణుగూరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, వైఎస్ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 2మహా :** మండలం లోని వివిధ గ్రామాలలో వినాయక చవిత నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పలు కేంద్రాల వద్ద మహిళలు భక్తులు కుంకుమ పూజలు నిర్వహిస్తున్నారు. మరి కొన్ని చోట్ల అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ప్రతీ రోజు మండపాల వద్ద ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతున్నారు. కోనాయిగూడెం గ్రామంలో మండపం వద్ద రాచమళ్ల మహేష్ ఆధ్వర్యంలో మంగళవారం పూజలు నిర్వహించారు.

మహా పత్రిక
Follow: @ANNTELUGU
WWW.EPAPER.MAHAADAILY.COM
03-09-2025 బుధవారం


## గ్రామపంచాయతీ ఎన్నికలకు..
# సిద్ధమైన ఖమ్మం జిల్లా

**ఖమ్మం, మహా :** ఖమ్మం జిల్లా వ్యాప్తంగా రెండోసారి జరగబోతున్న గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల కోసం ఏర్పాట్లు పూర్తిచేశారు. మొత్తం 20 మండలాల పరిధిలో 571 గ్రామపంచాయతీలు, 5,214 వార్డులు ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 8,02,691 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 3,88,244 మంది పురుషులు, 4,14,425 మంది మహిళలు, 22 మంది ఇతర లింగవర్గానికి చెందిన వారు ఉన్నారు.

**ఎక్కువ ఓటర్లు ఉన్న మండలం కుసుమంచి.**

జిల్లాలోని కుసుమంచి మండలం అత్యధికంగా ఓటర్లను కలిగి ఉంది. మొత్తం 50,149 మంది ఓటర్లు (24,251 పురుషులు, 25,896 మహిళలు, 2 ఇతరులు) తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఈ మండలంలోనే 364 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు.

**తక్కువ ఓటర్లు ఉన్న మండలం – వైరా**

వైరా మండలం మాత్రం జిల్లాలో తక్కువ ఓటర్లను కలిగి ఉంది. కేవలం 27,306 మంది ఓటర్లు (13,175 పురుషులు, 14,130 మహిళలు, 1 ఇతర లింగవర్గం) ఇక్కడ ఓటు వేయనున్నారు. పోలింగ్ కోసం 200 స్టేషన్లు మాత్రమే ఏర్పాటు చేశారు.

**మండలాల వారీగా ఓటర్ల గణాంకాలు**

1. బోనకల్ మండలం
గ్రామపంచాయతీలు: 22
వార్డులు: 210
పురుష ఓటర్లు: 17,611
మహిళా ఓటర్లు: 18,769
ఇతరులు: 1
మొత్తం ఓటర్లు: 36,381
పోలింగ్ స్టేషన్లు: 210

**2. చింతకాని మండలం**
జి.పి: 26 ఎ వార్డులు: 248
పురుషులు: 19,987 ఎ మహిళలు: 21,720
మొత్తం: 41,707
పోలింగ్ స్టేషన్లు: 248

**3. ఎంకూరు మండలం**
జి.పి: 25 ఎ వార్డులు: 216
పురుషులు: 13,390 ఎ మహిళలు: 14,530
మొత్తం: 27,920
పోలింగ్ స్టేషన్లు: 216

**4. కల్లూరు మండలం**
జి.పి: 23 వార్డులు : 214
పురుషులు: 17,364 ఎ మహిళలు: 18,166
మొత్తం: 35,530
పోలింగ్ స్టేషన్లు: 214

**5. కామేపల్లి మండలం**
జి.పి: 24 ఎ వార్డులు: 218
పురుషులు: 17,437 ఎ మహిళలు: 18,102
మొత్తం: 35,539
పోలింగ్ స్టేషన్లు: 218

**6. ఖమ్మం రూరల్ మండలం**
జి.పి: 20 ఎ వార్డులు: 202
పురుషులు: 17,155 ఎ మహిళలు: 18,640 ఇతరులు: 2
మొత్తం: 35,797
పోలింగ్ స్టేషన్లు : 202

**7. కొనిజర్ల మండలం**
జి.పి: 27 ఎ వార్డులు: 254
పురుషులు: 20,370 ఎ మహిళలు: 21,493 ఇతరులు: 1
మొత్తం: 41,864
పోలింగ్ స్టేషన్లు: 254

**8. కుసుమంచి మండలం**
జి.పి: 41 వార్డులు: 364
పురుషులు: 24,251 ఎ మహిళలు: 25,896 ఇతరులు: 2
మొత్తం: 50,149
పోలింగ్ స్టేషన్లు: 364

**9. మధిర మండలం**
జి.పి: 27 ఎ వార్డులు: 236
పురుషులు: 15,306 ఎ మహిళలు: 16,419 ఎ ఇతరులు: 3
మొత్తం: 31,728
పోలింగ్ స్టేషన్లు: 236

**10. ముదిగొండ మండలం**
జి.పి: 25 ఎ వార్డులు: 246
పురుషులు: 23,274 ఎ మహిళలు: 25,278 ఎ ఇతరులు: 2
మొత్తం: 48,554
పోలింగ్ స్టేషన్లు: 246

**11. నెలకొండపల్లె మండలం**
జి.పి: 32 ఎ వార్డులు: 300
పురుషులు: 23,691 ఎ మహిళలు: 25,841 ఎ ఇతరులు: 1
మొత్తం: 49,533
పోలింగ్ స్టేషన్లు: 300

**12. పెనుబల్లి మండలం**
జి.పి: 33 ఎ వార్డులు: 298
పురుషులు: 21,342 ఎ మహిళలు: 22,531
మొత్తం: 43,873
పోలింగ్ స్టేషన్లు: 298

**13. రఘునాథపాలెం మండలం**
జి.పి: 37 ఎ వార్డులు: 308
పురుషులు: 19,420 ఎ మహిళలు: 21,366 ఎ ఇతరులు: 4
మొత్తం: 40,790
పోలింగ్ స్టేషన్లు: 308

**14. సత్తుపల్లి మండలం**
జి.పి: 21 ఎ వార్డులు: 208




పురుషులు: 17,424 ఎ మహిళలు: 18,735 ఎ ఇతరులు: 1
మొత్తం: 36,160
పోలింగ్ స్టేషన్లు: 208

**15. సింగరేణి మండలం**
జి.పి: 41 ఎ వార్డులు: 356
పురుషులు: 22,205 ఎ మహిళలు: 23,205 ఎ ఇతరులు: 1
మొత్తం: 45,411
పోలింగ్ స్టేషన్లు: 356

**16. తల్లాడ మండలం**
జి.పి: 27 ఎ వార్డులు: 252
పురుషులు: 22,547 ఎ మహిళలు: 23,713 ఎ ఇతరులు: 1
మొత్తం: 46,261
పోలింగ్ స్టేషన్లు: 252

**17. తిరుమలాయపాలెం మండలం**
జి.పి: 40 వార్డులు: 356
పురుషులు: 24,557 ఎ మహిళలు: 26,213 ఎ ఇతరులు: 1
మొత్తం: 50,771
పోలింగ్ స్టేషన్లు: 356

**18. వెంసూరు మండలం**
జి.పి: 26 ఎ వార్డులు: 244
పురుషులు: 18,122 ఎ మహిళలు: 18,870
మొత్తం: 36,992
పోలింగ్ స్టేషన్లు: 244

**19. వైరా మండలం**
జి.పి: 22 ఎ వార్డులు: 200
పురుషులు: 13,175 ఎ మహిళలు: 14,130 ఎ ఇతరులు: 1
మొత్తం: 27,306
పోలింగ్ స్టేషన్లు: 200

**20. యెర్రుపాలెం మండలం**
జి.పి: 31 వార్డులు: 284
పురుషులు: 19,616 ఎ మహిళలు: 20,808 ఎ ఇతరులు: 1
మొత్తం: 40,425
పోలింగ్ స్టేషన్లు: 284

**మొత్తం ఖమ్మం జిల్లా గణాంకాలు**
గ్రామపంచాయతీలు: 571
వార్డులు: 5,214
పురుష ఓటర్లు: 3,88,244
మహిళా ఓటర్లు: 4,14,425
ఇతరులు: 22
మొత్తం ఓటర్లు: 8,02,691
పోలింగ్ స్టేషన్లు: 5,214

**మహిళల ప్రాధాన్యం స్పష్టంగా**

జిల్లాలో మొత్తం ఓటర్లలో మహిళలు 4,14,425 మంది ఉండటం ప్రత్యేకత. పురుష ఓటర్ల కంటే మహిళలు 26,181 మంది ఎక్కువగా ఉన్నారు. గ్రామీణ ఎన్నికల్లో మహిళల ఆధిపత్యం ఎంత ప్రభావం చూపుతుందో చూడాల్సి ఉంది.

**పోలింగ్ ఏర్పాట్లు**

జిల్లాలోని అన్ని మండలాల్లో పోలింగ్ సజావుగా జరిగేలా అధికారులు చర్యలు చేపట్టారు. ప్రతీ మండలంలో పోలింగ్ స్టేషన్లను భద్రతా దృష్ట్యా సక్రమంగా కేటాయించారు. ఎక్కడెక్కడ ఎక్కువ ఓటర్లు ఉన్నారో దానిని బట్టి బలమైన భద్రతా బందోబస్తు కూడా ఉండనుంది.

## కేసీఆర్ నిర్ణయం చారిత్రాత్మకం.. మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

**మణుగూరు, మహా :** బీఆర్ఎస్ పార్టీ అంటే ఒక కుటుంబ పార్టీ కాదని, ఇది నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు. మంగళవారం ఆయన ఓ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. కొద్దిరోజులుగా కల్వకుంట్ల కవిత వ్యవహారాలు పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే స్థితి తెచ్చాయని, అలాంటి సందర్భంలో పార్టీ అధ్యక్షులు కేసీఆర్ తీసుకున్న నిర్ణయం సమయోచితమై, చరిత్రలో నిలిచిపోయేంత గొప్పదని ఆయన పేర్కొన్నారు. తప్పు చేస్తే కుటుంబ సభ్యులనైనా ఉపేక్షించనని కేసీఆర్ గతంలో చెప్పిన మాటలకు ఈ నిర్ణయం అద్దం పట్టిందన్నారు. పార్టీ కంటే ఎవ్వరూ పెద్దవారు కారనే విషయం మరొక్కసారి నిరూపితమైందని తెలిపారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగానికి సిద్ధమైన కేసీఆర్, పార్టీ కోసం కన్నకూతురినీ వదులుకున్న అరుదైన నాయకుడన్నారు.



## కారేపల్లిలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి



**కారేపల్లి, మహా:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సినిమా హాల్ సెంటర్‌లోని వైఎస్ఆర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైఎస్ఆర్ పేదలకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఆయనను పేదల గుండెలలో పదిలంగా నిలిపాయని తెలిపారు. పేదలకు విద్య, వైద్యం, సంక్షేమానికి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అధిక నిధులు కేటాయించి పేదల పక్షపాతిగా నిలిచారన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, తలారి చంద్రప్రకాశ్, మేదరి వీరప్రతాఫ్(టోనీ), సురేందర్ మనియార్, అడ్డగోడ ఐలయ్య, అడపా పుల్లారావు, కుర్సం సత్యనారాయణ, తోటకూరి రాంబాబు, గుగులోత్ మంగ్యా, సట్టు వీరభద్రం, గుగులోత్ వినోద్‌నాయక్, పప్పుల నిర్మల, షంషుద్దీన్, షఫీ, అజ్మీర మంగ్యా, జర్పుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మిలిటెన్సీ పోరాటాల ద్వారానే..

# ప్రజా సమస్యల పరిష్కారం

**సిపిఐ త్యాగాల పునాదిపై పార్టీ బలోపేతం..**

**జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా**




**మణుగూరు, మహా :** మిలిటెంట్ పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలకు పరిష్కారం సాధ్యమని, ఎన్నో త్యాగాల పునాదులపై సిపిఐ గ్రామ గ్రామాన బలోపేతం అయ్యిందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. మంగళవారం నాడు పినపాక నియోజకవర్గంలోని కిన్నెర కళ్యాణ మండపంలో జరిగిన పార్టీ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. పినపాక నియోజకవర్గం అనేది పోరాటాలకు, త్యాగాలకు కేంద్రబిందువన్నారు. నాడు భూస్వాములపై పేదల కోసం సాగిన పోరాటాల ఫలితంగా అనేక మంది పేదలకు భూములు దక్కాయన్నారు. కమ్యూనిస్టు పార్టీ కంచుకోటగా నిలిచిన ఈ ప్రాంతంలో ప్రజల కోసం, కార్మికుల కోసం, రైతు కూలీల కోసం అనేక ఉద్యమాలు నిర్మించిన నాయకుల త్యాగాలను మరువలేమని కొని ఆడారు. ఆ త్యాగాల పునాదులపైనే పార్టీ బలోపేతమై నేటికీ ప్రతి ఎన్నికల్లో విజయఢంకా మోగిస్తోందని తెలిపారు. గల్లీ నుండి ఢిల్లీ వరకు ఎమ్మెల్యేలు, ఎంపీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సొసైటీ, సింగరేణి ఎన్నికల్లో సిపిఐ తిరుగులేని శక్తిగా నిలిచిందని, అభివృద్ధి, సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలను అమలు చేసిన పార్టీ సిపిఐ అన్నారు. పేదల పక్షాన, కార్మికుల పక్షాన, నిర్వాసితుల పక్షాన పోరాటాలకు పుట్టినిల్లే పినపాక నియోజకవర్గమని, భవిష్యత్తులో కూడా గెలుపే లక్ష్యంగా ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అయోధ్య లేని లోటు బాధాకరం. అయినా అందరం ఐక్యంగా ఉంటూ ఆయన ఆశయ సాధన కోసం పనిచేయాలన్నారు. రేపటి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా ఆయన త్యాగాలకు న్యాయం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు మున్న లక్ష్మికుమారి, రేసు ఎల్లయ్య, కమటం వెంకన్న, మువ్వా వెంకటేశ్వరరావు, దుర్గాల సుధాకర్, జక్కుల రాజబాబు, అనంతననేని సురేష్, పద్మనాభరాజు, వంగర సతీష్, వాగబోయిన రమేష్, కొామరం హనుమంత్, పేరాల శ్రీనివాస్, సబ్కా నాగేశ్వరరావు, వై. రాంగోపాల్, సొందే కుటుంబరావు, ఎడారి రమేష్, ఏర్పుల మల్లికార్జున్, అలవాల సీతారామరెడ్డి, గడ్డం మనోహరచారి, పత్తిపాటి నాగేశ్వరరావు, గగొగ్గల కృష్ణ, తోట రమేష్, గడ్డం వెంకటేశ్వర్లు, రాయల బిక్షం, కొత్తపల్లి సీతారాములు, వేర్పుల నరేష్, కణితి సత్యనారాయణ, మంగి వీరయ్య, వజ్జా వెంకటేశ్వర్లు, సమ్మక్క, నిర్మల, సుజాత, వీరమ్మ, లక్ష్మి, బాడిస సతీష్, వెంకన్న, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

---

**సింగరేణి కొత్తగూడెం ఏరియాలో 10.41లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 10.51లక్షల టన్నులు ఉత్పత్తి**

# 101 శాతం వృద్ధి

**: జిఎం ఎం షాలెంరాజు**




**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 2 (మహా) :** సింగరేణి కొత్తగూడెం ఏరియా 2025-2026 ఆర్థిక సంవత్సరం ఆగస్టు నెలలో కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించబడిన 10.41లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 10.51లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 101 శాతం ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడం జరిగినదని, అదే విధంగా 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి ఆగస్టు నెల వరకు 57.75 లక్షల టన్నులకు గాను 59.21 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 103 శాతం ఉత్పత్తి లక్ష్యం సాదించమని, మరియు రోడ్డు మరియు రైల్ ద్వారా 12.75 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందని ,అదే విధంగా 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి ఆగస్టు నెల వరకు 65.78 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందని, అలాగే నూతనంగా అనుమతులు వచ్చిన వీకే ఓసి ప్రాజెక్ట్ పనులు అతి త్వరలో ప్రారంభిస్తామని కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు ఒక ప్రకటనల తెలియజేసారు.

---

# భార్యను గొంతు నులిమి చంపిన ఆటో డ్రైవర్



**ఖమ్మం, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలో మంగళవారం దారుణ ఘటన చోటుచేసుకుంది. వ్యసనాలకు బానిసైన ఆటో డ్రైవర్, తనను మందలించిన భార్యను గొంతు నులిమి హత్య చేశాడు. సమాచారం ప్రకారం బూర్గంపాడు మండల కేంద్రానికి చెందిన శంషీర్ పాషా అలియాస్ చోటే బాబా ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. అయితే అతను కొంతకాలంగా బెట్టింగ్‌ల వ్యసనానికి బానిసైపోయాడు. మొదట్లో చిన్న మొత్తాలతో ఆడినా, క్రమంగా అప్పులు చేసి మరీ వాటిలో నిమగ్నమయ్యాడు. దీంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి మరింత దెబ్బతింది. ఈ విషయమై భార్య మహిముధాబేగం అలియాస్ సోనీ (30) తరచూ భర్తను మందలిస్తూ వ్యసనాలు మానుకోవాలని కోరేది. ఈ నేపథ్యంలో మంగళవారం కూడా భార్యతో వాగ్వాదం జరిగింది. ఆవేశానికి లోనైన శంషీర్ పాషా, భార్యను గొంతు నులిమి హత్య చేశాడు. అనంతరం నేరుగా బూర్గంపాడు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. సమాచారం అందుకున్న ఎస్సై ప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో బూర్గంపాడు ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

---

# కాంటాక్ట్ కార్మికులకు ప్రమాద బీమా వర్తింప చేయాలి

**: ఐఎఫ్‌టియు నేత నాజర్ పాషా**



**మణుగూరు, మహా :** సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో జరిగిన ప్రమాద ఘటనల్లో దుర్మరణం పాలైన సింగరేణి కాంటాక్ట్ కార్మికులు కుంజా జగన్, కూచిపూడి వీరభద్రం కుటుంబాలకు సింగరేణి హెచ్‌డీఎఫ్‌సి ఒప్పందం ప్రకారం ఇరవై లక్షల ప్రమాద భీమా వర్తింప చేయాలని ఐఎఫ్‌టియు నేత నాజర్ పాషా డిమాండ్ చేశారు. ఈ మేరకు ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో మంగళవారం నాడు హైదరాబాద్ సింగరేణి భవన్‌లో సీఎండీ ఎన్ బలరాంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మణుగూరు మనుగడకు కొత్త గనులు ప్రారంభించాలని, పీకేఓసీ విస్తరణకు కార్యాచరణ చేపట్టాలని కోరారు. అదేవిధంగా, ఈపీ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించటం, ప్రమోషన్ ఖాళీలు భర్తీ చేయటం, కాంటాక్ట్ కార్మికుల వేతనాల పెంపు, సొంత ఇళ్ల కలను నిజం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

---

# రైతు సంక్షేమమే మా లక్ష్యం

- ఎరువుల కొరత ఉండదు
- నిన్న ఒక్కరోజే 9 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా
- వారం రోజుల్లో మరో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా
- పంటనష్టం సర్వేకు డెడ్‌లైన్ ..5 రోజులు మాత్రమే
- ఎరువుల కోసం కేంద్రంతో నిరంతర సంప్రదింపులు
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం, మహా :** రైతు అన్నదాత. ఆయన శ్రమతోనే దేశం ఆహార భద్రత సాధిస్తుంది. పంటలు పండకపోతే, దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలవుతుంది. అలాంటి రైతుల సంక్షేమాన్ని కాపాడటమే తెలంగాణ ప్రభుత్వ ముఖ్య ధ్యేయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. వర్షాల కారణంగా పంటలకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి, రైతులకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. మరోవైపు, రాబోయే వ్యవసాయ సీజన్‌లో ఎరువుల కొరత లేకుండా చూడటానికి యూరియా సరఫరాను వేగవంతం చేస్తున్నట్టు తెలిపారు. రైతుల ప్రయోజనాలే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఎరువుల సరఫరా, పంటనష్టం పరిహారం, రైతుల సంక్షేమం దిశగా ప్రభుత్వం ఏ మాత్రం రాజీపడదని ఆయన స్పష్టం చేశారు. నిన్న ఒక్కరోజే 9 వేల మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి సరఫరా చేశామని, ఇవాళ్టితో మరో 5 వేల మెట్రిక్ టన్నులు చేరనున్నాయని వెల్లడించారు. ఈ యూరియా రైలు రేక్ పాయింట్లయిన సనత్‌నగర్, వరంగల్, జడ్చర్ల, నాగిరెడ్డిపల్లి, మిర్యాలగూడ, కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాలకు పంపిణీ అవుతుందని వివరించారు. రాబోయే వారం రోజుల్లో కరాయికల్, గంగవరం, దామ్ర పోర్టుల ద్వారా మరో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరనుందని తెలిపారు. రైతులకు అవసరమైన యూరియాను ఎటువంటి ఇబ్బందులు లేకుండా, డిమాండ్‌కు అనుగుణంగా పంపిణీ చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఎరువుల సరఫరా విషయంలో కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇటీవల వర్షాల కారణంగా రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, పంట నష్టం సర్వేను 5 రోజుల్లోపు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తుమ్మల వెల్లడించారు. రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా సకాలంలో పరిహారం అందించే చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. "రైతులే తెలంగాణకు బలమైన వెన్నెముక. వారిని రక్షించడం, వారికి భరోసా కల్పించడం ప్రభుత్వ ధ్యేయం. యూరియా కొరత లేకుండా సమయానికి సరఫరా చేస్తాం. పంట నష్టపోయిన వారికి తగిన న్యాయం చేస్తాం" అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు.